# ఆదిలాబాద్-మంచిర్యాల



# సూర్య

www.suryaaa.com

◆ నిర్మల్ ◆ కొమురంభీం ఆసిఫాబాద్

శనివారం 26 అక్టోబర్ 2024,
పేజీలు 07




## అఖిల భారత పశుగణన కార్యక్రమం పకడ్బంధీగా నిర్వహించాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల ప్రతినిధి, 25అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :** 21వ అఖిల భారత పశుగణన – తెలంగాణ కార్యక్రమాన్ని జిల్లాలో పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో గల కలెక్టర్ చాంబర్లో జిల్లా పశువైద్య-పశు సంవర్ధక శాఖ అధికారి ఈర్ల శంకర్, మండలాల పశు వైద్యాధికారులతో కలిసి పశుగణన కార్యక్రమ గోడప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 21వ అఖిలభారత పశుగణన-తెలంగాణ సర్వే కార్యక్రమం జిల్లాలో ఫిబ్రవరి 28, 2025 వరకు కొనసాగుతుందని, ఈ ప్రక్రియలో ఆవులు, గేదెలు, గొర్రెలు, కోళ్ళు, మేకలు, ఇతర జంతువుల సమాచారాన్ని డిజిటల్ పద్ధతిలో మొబైల్ అనువర్తనం ద్వారా నిక్షిప్తంగా చేయడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ గ్రామాన్ని ప్రాతిపదికగా తీసుకొని జిల్లాలోని గ్రామపంచాయతీలలో, వార్డులలో పశుగణన చేసేందుకు 127 మంది ఎన్యుమరేటర్లను నియమించి తగిన శిక్షణ ఇవ్వడం జరిగిందని తెలిపారు. అన్ని మండలాలలోని పశు వైద్యాధికారుల పర్యవేక్షణలో పశుగణన, డిజిటల్ అనువర్తనం ద్వారా పశువుల సమాచారాన్ని నిక్షిప్తం చేయడం జరుగుతుందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే ప్రక్రియను సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### 6.53 కోట్ల విలువగల బియ్యం

## మాయం చేసిన రైస్ మిల్లు యజమాని రమేష్ అరెస్టు



**బెల్లంపల్లి, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:** రూపాయలు 6.53 కోట్ల రూపాయల విలువగల బియ్యాన్ని మాయం చేసిన కేసులో నిందితుడైన రైస్ మిల్లు యజమాని దర్శనాల రమేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ ఎస్డి అప్జలొద్దీన్ శుక్రవారం తెలిపారు. బెల్లంపల్లి మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో గల మాతేశ్వరి ఆగ్రో ఇండస్ట్రీస్ రైస్ మిల్లు నిర్వహకుడైన దర్శనాల రమేష్ 2023-24 సంవత్సరానికి ఖరీఫ్ కు సంభందించిన వరి ప్రొక్యూర్ మెంట్ సెంటర్ ద్వారా 3850 మెట్రిక్ టన్నుల వడ్లు పొందాడని వీటిలో నుంచి 67 శాతం అంటె 2828 మెట్రిక్ టన్నుల బియ్యం తిరిగి ఇవ్వకుండా రమేష్ ఆ బియ్యాన్ని మాయం చేసినట్లు జిల్లా సివిల్ సప్లై మేనేజర్ శ్రీకల ఈ నెల 23న తాళ్లగురిజాల పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడంతో ఆయనపై క్రిమినల్ కేసు నమోదు చేయడం జరిగిందని సీఐ తెలిపారు. దర్శనాల రమేష్ భీమారం మండలం అంకుషాపూర్ గ్రామానికి చెందిన వాడన్నారు.

### జిల్లాలో మాతృత్వ మరణాలు


## తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలి

➷ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ➷మాతృత్వ మరణాల నియంత్రణపై వైద్యారోగ్యశాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం ➷ హై పవర్ కమిటీని ఏర్పాటుకు ఆదేశాలు జారీ



**నిర్మల్ అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో మాతృత్వ మరణాలు తగ్గించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ వైద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో మాతృత్వ మరణాల నియంత్రణపై వైద్యారోగ్యశాఖ అధికారులతో ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మాతృ మరణాలను నిరోధించడానికి కలెక్టర్ అధ్యక్షతన సంబంధిత అధికారులతో హై పవర్ కమిటీని ఏర్పాటు చేయాలన్నారు. దీపావళి తర్వాత ఈ హై పవర్ కమిటీ ఆధ్వర్యంలో హైరిస్క్ గర్భిణుల జాబితాను సిద్ధం చేసి, దానికి అనుగుణంగా ఎక్కువ హైరిస్కు గర్భిణులు ఉన్న ప్రదేశాలలో ఏఎన్ఎంల సంఖ్యను పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భం దాల్చిన వెంటనే మహిళలకు పరీక్షలు నిర్వహించి, వారి ఆరోగ్య స్థితిని




నమోదు చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో హై రిస్క్ గర్భస్థ మహిళలని గుర్తించి, దానికి అనుగుణంగా చికిత్సలను తీసుకునే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. గర్భిణులకు పోషకాహార ఆవశ్యకతపై అవగాహన కల్పించాలన్నారు. హై రిస్క్ గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ ఉంచి, ఎప్పటికప్పుడు వారి ఆరోగ్య స్థితిని తెలుసుకుంటూ అవసరమైన వైద్య చికిత్సలు అందించాలని సూచించారు. హైరిస్కు గర్భిణీలను గుర్తించేందుకుగాను గ్రామీణ స్థాయిలో ఏఎన్ఎం ఆశ, అంగన్వాడి సిబ్బందికి అవసరమైన శిక్షణలను ఇవ్వాలన్నారు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రాజేందర్, వైద్యాధికారులు సురేష్, సౌమ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా

## ఆధునిక సాంకేతిక విద్య

**- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్**



**మంచిర్యాల ప్రతినిధి,25అక్టోబర్, సూర్య మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలను మరింత పెంపొందించి అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా అభ్యర్ధులకు అందించడం జరుగుతుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ఉపాధి, శిక్షణ శాఖ డైరెక్టర్ కృష్ణ ఆదిత్య, ఇతర ఉన్నతాధికారులతో కలిసి గూగుల్ మీట్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఐ.టి.ఐ. కళాశాలల ప్రిన్సిపాళ్ళతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, శిక్షణ, పరిశ్రమల శాఖ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక విద్యా ప్రమాణాలతో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ద్వారా నేటి పోటీ ప్రపంచంలోని సాంకేతికను విద్యార్థులకు అందించడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల మొదటి విడత పనులను వేగవంతం చేసి, 2వ విడత పనులతో కలిసి జనవరి-2025లోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ.ఎస్.ఐ. డిస్పెన్సరీల ఏర్పాటుకు అనువైన స్థలం గుర్తించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ల ఏర్పాటులో భాగంగా మొదటి విడతలో జిల్లాలోని మందమర్రి పట్టణంలో గల ఐ.టి.ఐ. కళాశాలను ఎంపిక చేయడం జరిగిందని, ఈ క్రమంలో 172 సీట్లను కేటాయించగా ఇప్పటి వరకు 149 సీట్లు భర్తీ చేయడం జరిగిందని, మిగిలిన సీట్లను మాసాంతంలోగా భర్తీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2వ విడతలో శ్రీరాంపూర్ ఐ.టి.ఐ.కి సంబంధించి నస్పూర్ మండల కేంద్రంలో అడ్వాన్స్డ్ టెక్నాలజీ సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మంచిర్యాల పట్టణంలోని ఐ.టి.ఐ. కళాశాలలో సెంటర్ ఏర్పాటు పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ.ఎస్.ఐ. డిస్పెన్సరీ ఏర్పాటుకు సంబంధిత శాఖల సమన్వయంతో భూమి గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కార్మికశాఖ మొద్దు నిద్ర వీడాలి

⇔ కార్మికుల కష్టాలు తీర్చాలి
⇔ లేబర్ సైట్‌ను వెంటనే పునరుద్ధరించాలి
⇔ ఎమ్ సి పి ఐ (యు), ఏఐసిటియు డిమాండ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి కాంట చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద భారత మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ (ఐక్య),అఖిల భారత కార్మిక సంఘాల కేంద్రం ల ఆధ్వర్యంలో అడ్డ కూలీల కష్టాలు తీర్చాలని,లేబర్ సైట్ ను వెంటనే పునరుద్ధరించాలని అసంఘటిత కార్మికులతో శుక్రవారం రోజున పెద్ద ఎత్తున రాస్తారోకో జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే నీళ్లు,నిధులు, నియామకాలు వస్తాయని ఆశతో ఈ ప్రాంత యువత ఎన్నో కలలు కన్నారని,చదువుకున్న యువతకు ప్రభుత్వాలు ఉద్యోగ నియామకాలు చేపట్టక పోవడంతో నిరుద్యోగం పెరిగి నూటికి 90శాతం మంది కూలి పని చేసుకుంటున్నారని,గత 2 నెలలుగా కార్మిక శాఖకు చెందిన ఆన్లైన్ సైట్ పనిచేయక పోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,చాలా మంది కొత్త కార్డులకు దరఖాస్తు చేసుకోలేక పోతున్నారని, కార్డు ఉన్నవారి సమయం కావడంతో రినివల్ కావడంలేదని, కార్మికులకు కార్మిక శాఖ నుండి రావాల్సిన డెత్,బర్త్,మ్యారేజ్ లాంటి తదితర బెనిఫిట్స్ అందడం లేదని,పొరపాటున కార్మికునికి అనుకోకుండా ఏదైనా జరిగి అంగ వైకల్యం కలిగితే అతనికి రావాల్సిన బెనిఫిట్స్ అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, 2నెలల నుండి సైట్ ఓపెన్ చేయాలని కలెక్టర్ తో పాటు ఆయా శాఖలకు సంబందించిన




అధికారులకు ఎన్నో సార్లు వినతిపత్రాలు అందించిన స్పందన లేదని,కార్మిక శాఖ నిద్రవ్యవస్థను విడనాడాలని,కార్మిక శాఖ మంత్రి,కమీషనర్ వెంటనే స్పందించి ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన సదస్సులు నిర్వహించి ప్రతి కార్మికునికి లేబర్ కార్డులు అందించాలని,ఈ 2నెలలుగా ఇబ్బందులు పడుతున్న కార్మికులకు న్యాయం చేయాలని వారి రినివల్ టైం పొడిగించాలని,లబ్దిదారులకు లబ్ది చేకూరేలా చర్యలు తీసుకోవాలని,లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు ఆరెపల్లి రమేష్,రామకృష్ణ,సతయ్య,శంకర్,రాజయ్య తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన విద్యాధికారి రవీంద్ర కుమార్

**నేరడిగొండ, 25, సూర్య మేజర్ న్యూస్ :**



మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలను శుక్రవారం రోజున జిల్లా మాధ్యమిక విద్యాధికారి కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బోధన తరగతి గదులను తిరిగి పరిశీలించారు. విద్యార్థుల పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులతో సమావేశం ఏర్పాటు చేసి రికార్డులను పరిశీలించారు. జరగబోయే వార్షిక పరీక్షలకు విద్యార్థిని విద్యార్థులను సంసిద్ధత చేయాలని , రోజువారి హాజరు మెరుగుపరచాలని అధ్యాపకులకు తెలియజేశారు. ఈ తనిఖీలో కళాశాల ప్రిన్సిపల్ షబానా తరాన్నమ్ అధ్యాపకులు ఉన్నారు.

## ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఒక్క డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించలేదు

**తలమడుగు అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

10 సంవత్సరాల పాటు రైతులను పట్టిపీడించి కనీసం లక్ష రూపాయల రుణమాఫీ ని కూడా సరిగ్గా చేయలేని అప్పటి ప్రభుత్వం ఈ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇప్పుడు పేదోడి వైపు రైతుల వైపు వాళ్ళు కష్టాలు ఒక్కొక్కటిగా తీరుస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్



రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని బోథ్ నియోజకవర్గం ఇంచార్జ్ ఆడే గజేందర్ అన్నారు. తలమడుగు మండలంలోని సుంకిడి అంతర్రాష్ట్ర రహదారిపై తలమడుగు, తాంసి, భీంపూర్ మండలాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టుతూ కాళ్లతో తంతు ఆ బొమ్మను దహనం చేయడం జరిగింది. బోథ్ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాట్లాడుతూ అదిలాబాదుకు వచ్చి ఏదో పొడుస్తానంటూ పెద్ద పెద్ద మాటలు వదిలి ఏకంగా సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేసి వెళ్లిన కేటీఆర్ పది సంవత్సరాలు ఉండి కనీసం రైతులను పట్టించుకోలేదు ఇప్పుడు రైతులకు దగ్గర అంటే ఎవరు నీ మాటలు నమ్మరంటూ మీ మాటలు తెలుసు. ఉన్నన్ని సంవత్సరాలు కనీసం యువతకు ఉద్యోగాలు కల్పించలేదు, పేపర్ లీకులు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించక, దళిత బంధు పథకంలో ఎన్నో డబ్బులు మింగుతూ గడిపిన పార్టీ మీద నోరు జారేటప్పుడు అదుపులో ఉంచుకోవాలని హెచ్చరించారు. స్థానిక బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వాళ్ళ ప్రభుత్వంలో జడ్పిటిసి గా ఉండి కనీసం నేరడిగొండ మండలంలో ఒక్క పేదోడికైనా డబల్ బెడ్ రూమ్ ఇల్లు కట్టించకుండా రైతులకు రుణమాఫీ చేయకుండా ఉన్న అప్పటి ప్రభుత్వాన్ని అడగకుండా ఎటు పోయిండు అప్పుడు ఇప్పుడు రైతుల వైపు నిలబడ్డాం పేదోడికి న్యాయం చేద్దామంటే మీ మాటలు ఎవరు చేతులు కట్టుకొని వినడానికి లేరు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి గోక గణేష్ రెడ్డి డిసిసిబి చైర్మన్ అడ్డి బోజారెడ్డి నాయకులు రాజేశ్వర్ శ్రీధర్ రెడ్డి, నారాయణ, ప్రకాష్ రావు, ప్రవీణ్ రెడ్డి ,వెంకన్న యాదవ్, రఫీక్, రమేష్ ,సంతు, నరేష్ బాబు ఖాన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**గుడిహత్నూర్,అక్టోబర్,25 మేజర్ సూర్య న్యూస్:**

రైతులను అడ్డం పెట్టుకొని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జీ ఆత్రం సుగుణ మండిపడ్డారు. గురువారం ఆదిలాబాద్ పట్టణంలో బారాసా నిర్వహించిన సభలో కాంగ్రెస్ పార్టీపై కేటీఆర్ మాట్లాడిన మాటలను వ్యతిరేకిస్తూ శుక్రవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. . ఈ కార్యక్రమంలో అదిలాబాద్, పార్లమెంట్ ఇంచార్జిఆత్రం సుగుణ మాట్లాడుతూ రైతు రుణమాఫీ గురించి మాట్లాడే అర్హత కేటీఆర్ కు లేదన్నారు అదేవిధంగా ట్విట్టర్ టిల్లు కేటీఆర్ నిన్న సభలో రైతులపై ఎంతో ప్రేమ ఉన్నట్టు దొంగ ప్రేమ చూపిస్తూ ప్రజల్ని పక్కదోవ పట్టిస్తున్నాడని గతంలో లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా ఐదేళ్లలో రైతులను మోసం చేశారని ఖమ్మంలో రైతులకు సంఖ్యలు వేసిన రైతు ద్రోహిగా మిగిలినారని రైతుల్ని వేధించిన టిఆర్ఎస్ పార్టీ నేడు కపట ప్రేమ చూపిస్తుందని కేటీఆర్ నోటికి అడ్డు అదుపు లేకుండా ప్రజల పాలనపై సీఎం రేవంత్ రెడ్డి పై ఇష్ట నుసారన వ్యాఖ్యలుచేస్తూ చూస్తూ ఊరుకునేది లేదని హెచ్చరించారు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్యాల కరుణాకర్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి షాహిద్, అంకతి రవి ,జయరాం మండల ఉపాధ్యక్షులు ఆరిఫ్ ఖాన్ ప్రధాన కార్యదర్శి శ్యామ్ రావు గణేష్ గౌడ్ మండల ఎస్సి, ఎస్టీ సెల్అధ్యక్షులు దుబాక నరేష్, యూత్ అధ్యక్షులు విష్ణు మండల మహిళా అధ్యక్షురాలు అనసూయ కార్యదర్శి లలిత గంగమణి కాంగ్రెస్,మండల నాయకులు అంకతిరవి, మజీద్, మహేందర్,రవి ముండే ససనే మాధవ్ శంకర్ గోవింద్, చత్రుగన్ కత్తె రామదాస్ ఆవుల రమేష్,సురేష్, పునజీ ,విష్ణు , కాకిడే ఎక్నాథ్ పటేల్ .తొడసం రవి నాయకులు రమేష్ రాథోడ్ ,కృష్ణ మాలాజీ రాథోడ్ సుభాష్ సిడం శంకర్, నాగోరావు, గణేష్, జంగు సంజీవ్ ముస్తఫా శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించిన రక్త దాన శిబిరాన్ని ప్రారంభించిన ఏసీపీ ఏ.రవికుమార్ - 233 యూనిట్ల రక్తం సేకరణ

**బెల్లంపల్లి, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం రోజున బెల్లంపల్లి పట్టణంలోని పద్మశాలి భవన్ లో పోలీసుల ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని బెల్లంపల్లి ఏసిపి ఏ.రవికుమార్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం ప్రాణాపాయ స్థితిలో ఉన్నవారికి ప్రాణదానం లాంటిదని పేర్కొన్నారు. రక్తం దానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడిన వారు అవుతారని ఈ విషయాన్ని యువకులు ప్రజలు గమనించాలని కోరారు. ఈ సందర్భంగా 233 రక్త దానం చేయగా వారి నుంచి



233 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రూరల్ ఇన్స్పెక్టర్ ఎస్డీ అఫ్జలొద్దీన్, తాండూర్ సీఐ కె.కుమారస్వామి, శశిధర్ రెడ్డి, బెల్లంపల్లి డివిజన్ లోని ఎస్సై లు సున్నం రమేష్, ప్రవీణ్ కుమార్, ఆంజనేయులు,రాజశేఖర్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ,బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు అభినవ సంతోష్, కాసర్ల శ్రీనివాస్, కాసర్ల రంజిత్, ప్రణయ్, శ్రీనివాస్, రంజిత్, శైలజ, రజిత, సురేష్, యూత్ సభ్యులు, రవితేజ, సంపత్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ రైతు సంక్షేమం గురించి మాట్లాడడం హాస్యాస్పదం

**ఆదిలాబాదు,25అక్టోబర్,సూర్య మేజర్ న్యూస్**

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీమంత్రి కేటీఆర్ రైతుల సంక్షేమం గురించి మాట్లాడడం హాస్య స్పదంగా ఉందని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు శుక్రవారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడిన ఆయన కేటీఆర్ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు పదేళ్ల పాలనలో లక్ష రూపాయల రుణమాఫీని పూర్తిగా చేయలేనటువంటి అసమర్థ ప్రభుత్వం బిఆర్ఎస్ దేనన్నారు. మాజీ సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని అప్పుల అప్పుల కుప్పగా మార్చారని , వారు చేసిన అప్పులకు కోట్ల రూపాయలను తమ ప్రభుత్వం వడ్డీ కడుతుందన్నారు. ప్రభుత్వ ఆర్థిక స్థితి బాగా లేకున్నప్పటికి ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూపాయలు రెండు లక్షల రుణమాఫీని అమలు చేసిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. దీన్ని స్వాగతించాల్సింది పోయి రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించేలా అసత్య ప్రచారం చేయడం కేటీఆర్ దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అదిలాబాద్ జిల్లా కేంద్రంలో పత్తికి కనీస మద్దతు ధర కోసం ఆందోళనకు దిగిన అన్నదాతలను పోలీసులచే అరెస్టులు చేయించి ఇబ్బందులకు గురిచేసిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు. రైతులకు ఇచ్చే సబ్సిడీలు ఎత్తివేయడం ప్రధానమంత్రి ఫసల్ బీమా అమలు కాకుండా మొండి చేయి చూపిన ఘనత టిఆర్ఎస్ కే దక్కుతుందని ధ్వజమెత్తారు. కేటీఆర్ రైతుల సంక్షేమం పేరిట మొసలి కన్నీరు కార్చడం విడ్డూరంగా ఉందన్నారు .జిల్లా కేంద్రంలోనీ బహిరంగ సభలో కేటీఆర్ చేసిన మాటలను విని ప్రజలు నవ్వుకుంటున్నారని తెలిపారు. రైతుల కోసం ఏడాదికైనా




జైలుకు వెళ్తానని ప్రకటించిన కేటీఆర్ తాను చేసిన బాగోతాలకు ఎప్పటికైనా జైలుకి వెళ్ళడం ఖాయమన్నారు. ఇచ్చిన మాట మేరకు రైతులందరికి రుణమాఫీ ప్రక్రియ జరిగిందని, టెక్నీకల్ లోపాల ద్వారా రుణమాఫీ కానీ రైతుల నుండి ఇప్పటికే దరఖాస్తులు తీసుకోవడం జరిగిందని, త్వరలోనే అర్హత కలిగిన రైతులందరికి తమ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందని హామీ ఇచ్చారు. కేటీఆర్, బీఆర్ఎస్ పార్టీ నేతలు ఇప్పటికైనా తమ తీరును మార్చుకొని రైతులను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులే టిఆర్ఎస్ నాయకులను తరిమికొట్టే పరిస్థితులు వస్తాయనీ హెచ్చరించారుఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మావల మండల అధ్యక్షులు ధర్మపురి చంద్రశేఖర్కి సాన్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తాడిసేన వెంకట్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ కుదురుపాక సురేష్,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు కో ఆప్షన్ మెంబర్ రహీమ్ ఖాన్, నాయకులు నలిమేల నవీన్ రెడ్డి, కొరటి ప్రభాకర్, అడెల్లు, రంజిత్ రెడ్డి గౌతమ్, ఫెరోజ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**గుడిహత్నూర్,అక్టోబర్, 25 మేజర్ సూర్య న్యూస్:**కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలనిమండల బిఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఆదిలాబాద్ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు పోరుబాట కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అసమర్ధ పాలనను ప్రశ్నించిన కేటీఆర్ దిష్టిబొమ్మను శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కేంద్రంలో దహనం చేయడానికి వ్యతిరేకిస్తూ నిరసనగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఎదుట సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిఆర్ఎస్ నాయకులు దహనం చేశారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల నాయకులు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల గౌడ్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తుందని, కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్తారు అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని కులాలను, మతలను ఐక్యం చేసి ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు. దొంగ హామీలతో గద్దినెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు నెరవేర్చే వరకు బిఆర్ఎస్ పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు సంజీవ్ ముండే, మాజీ ఎంపిటిసి శగిర్ ఖాన్, జాదవ్ భీంరావ్, పవర్ రవి నాయక్, తెలంగే మాధవ్,దోమకొండ సుధాకర్, సిద్ధార్థ్ ససానే, సలీం ఖాన్, బేర దేవన్న, ఇమ్రాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



## రాయిగూడ లో కుమరం భీం విగ్రహా ఆవిష్కరణ

### - భీం ఆశయ సాధనకు కృషి చేయాలి

### - ఎమ్మెల్యేను ఘనం స్వాగతం పలికిన గ్రామస్తులు

**సిరికొండ అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్**

చట్టాలు హక్కుల కోసం పోరాడిన వారిగురించి భవిష్యత్తురాలకు తెలిసేలా విగ్రహాలు ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు సిరికొండ మండలలోని రాయిగూడ గ్రామంలో గ్రామస్తులు అధ్వర్యంలో ముందుగా ఎమ్మెల్యేకు ఘనం స్వాగతం పలికారు డోలు సన్నాయి వాయిద్యాలతో కుమరం భీం విగ్రహా కార్యక్రమానికి ముఖ్య



అతిథిగా హాజరయ్యారు బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు పెందుర్ నీలబాయి తో కలిసి భీం విగ్రహానికి ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం గర్వించదగ్గ గిరిజన తిరుగుబాటు వీరుడు గోండు పులి జల్ జంగిల్ జమీన్ నినాదాలతో పోరాటం చేసి ఆదివాసీల హక్కుల సాధనకు నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడిన యోధుడు కొమురం భీం ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని అయినా చూపిన బాటలో నడవాలని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పెందుర్ అమృత్ రావు,కుమరం రంఘం సార్మేడి అమృత్ రావు, సిరికొండ మండల తుండు దెబ్బ అధ్యక్షులు కుమరం యాదవ్ రావ్, ఆశ్రమం పాఠశాల ప్రధాన ఉపాధ్యాలు భాస్కర్, పెంటన్న రాజారాం, రవిదాస్, గ్రామ పటేల్ పంద్రం హనుమంత్ రావు, దేవరి పంద్రం శ్రీకాంత్, మాజీ సర్పంచ్ కృష్ణ, పెందుర్ లక్ష్మణ్, మాజీ ఎంపిటిసి సూర్యకాంతం, మాధవ్ పటేల్,వివిధ గ్రామ పటేల్ పెద్ద ఎత్తున హాజరయ్యారు.



# పశుగణన లెక్కలు పశుసంవర్ధక శాఖ అభివృద్ధికి బాట





**తలమడుగు అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

పశుసంవర్ధక శాఖ అధికారులు ప్రతి ఇంటికి వచ్చి పశుగణాన లెక్కిస్తారని దీనివల్ల వ్యవసాయ పశు సంవర్ధక శాఖ అభివృద్ధికి దోవతపడుతుందని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి బి. కిషన్ అన్నారు.మండలంలోని బరంపూర్ గ్రామంలో 21వ అఖిల భారత పశుగణన కార్యక్రమమును జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ బి. కిషన్ డిసిసిబి తలమడుగు మండల సహకార బ్యాంక్ చైర్మన్ ముడుపు దామోదర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది.ఈ మధ్యనే బదిలీపై వెళ్లిన డాక్టర్ దూద్ రాం రాథోడ్ గారికి, నూతనముగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ లావణ్య కు బరంపూర్ గ్రామస్తులు రైతులు అధికారుల సమక్షంలో సన్మానించారు అలాగే ప్రోగ్రాం వచ్చిన అతిథులకు సన్మానం చేయడం జరిగినది. తదనంతరం గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను పశువులకు వేయడం జరిగినది మరియు రైతులతో పశువుల వివరాలను అడిగి నమోదుకు శ్రీకారం చేపట్టడం జరిగినది తరువాత పోస్టర్లు విడుదల చేయటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పశుగణన అనేది ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి వ్యవసాయదారుల భవిష్యత్తును నిర్ణయించేది సర్వే అని తెలిపారు. దీనివలన మా సిబ్బంది ఇంటింటికి వచ్చి అన్ని రకాల పశుపక్షాదులు ఆవులు గేదెలు ఎడ్లు ఒంటెలు గాడిదలు పందులు ఇలా అన్ని జాతుల పశుసంపదను ఇంటింటికి వచ్చి నమోదు చేస్తారని వారికి సహకారం ఇవ్వాలని కోరారు దీనివలన మన యొక్క




గ్రామము రాష్ట్రము జిల్లా మరియు దేశంలో పశుసంపద ను లెక్కించడం వలన జాతీయస్థాయిలో లోకసభలో దీన్ని చర్చించి పశుసంవర్ధక శాఖకు కావలసిన బడ్జెట్ కానీ నిధులు కానీ సంక్షేమ పథకాలు గాని చేపట్టడం జరుగుతుంది అలాగే స్థూల ఆదాయము కోర్ ఇండికేటర్స్ అయినా మాంసము గుడ్లు పాలు ఉత్పత్తిని పెంచుకోవడానికి జిడిపిని నిర్దేశించడానికి ఒక ప్రణాళిక బద్ధమైన ప్రమాణం ను పెంచుకోవడానికి మార్గాలను నిర్దేశిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీవో శేఖర్ అలాగే పశు వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ గోవింద్ నాయక్ మరియు పశు వైద్యాధికారి డాక్టర్ లావణ్య మరియు డాక్టర్ దూదురాం రాథోడ్ , పర స్టాఫ్ హరీష్, సౌమ్య, విశాల్ ,సాయి ప్రసాద్,విజయ్ సుదర్శన్ ,పవన్ గోపాల మిత్రులు జంగు రాజు గంగన్న సాయి ఆశన్న తదితరులు అలాగే గ్రామ పెద్ద కేదారేశ్వర రెడ్డి, రంజిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోటాపోటీగా దిష్టిబొమ్మలు దహణాలు

**బోథ్, అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ శ్రేణులు, బి.ఆర్.ఎస్ నాయకులు పోతపోటీగాఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ, కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టి బొమ్మను దహనం చేయగా, మరోవైపు బి.ఆర్.ఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ ను దగ్ధం చేశారు.

### బోథ్ నియోజకవర్గ కేంద్రంలో కేటీఆర్ శవయాత్ర

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన, రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పాలన పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శవయాత్రను బోథ్



నియోజకవర్గ కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ నిర్వహించికాంగ్రెస్ శ్రేణులు కేటీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు .ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి లు మాట్లాడుతూ పది సంవత్సరాలలో ప్రజా అవసరాలను తీర్చకుండా, బీఆర్ఎస్ పార్టీ నాయకుల జేబులు నింపడానికి పనిచేసే, రైతులను రుణఉబీలోకి నెట్టేసి, విద్యార్థి నిరుద్యోగుల జీవితాన్ని పేపర్ లీకులతో నిర్లక్ష్యంగా నాడి రోడ్డుపై ఉంచి ఆదిలాబాద్ సభలో కేటీఆర్ మాట్లాడిన మాటలు దయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఉన్నాయని, ఆదిలాబాద్ జిల్లా ప్రజలకు యూనివర్సిటీ ఇవ్వకుండా, ఆదిలాబాద్ జిల్లా వరప్రదాయని కుప్టీ ప్రాజెక్టు కట్టకుండా రైతులను నిర్లక్ష్యం చేసి, పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వకుండా మూరీకి కూపాలలో ఉంచి, ఆదిలాబాద్ జిల్లా అభివృద్ధిని అడ్డుకున్న కేటీఆర్ ఇవ్వాళ ఈ జిల్లా గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు .రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసి హామీల అమలుకు సమయం ఉన్న ఉద్దేశపూర్వకంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంపై అవాకులు చివాకులు పేలినంత మాత్రాన ప్రజలు టిఆర్ఎస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని గుర్తుంచుకోవాలని అన్నారు. ఆదిలాబాద్ జిల్లా టిఆర్ఎస్ పార్టీకి నాయకత్వం వహిస్తున్న జోగు రామన్న , ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గత10 సంవత్సరాల నిర్లక్ష్యాన్ని ఒకసారి వెనక్కి తిరిగి చూసుకోవాలని, మీరు మీ పార్టీ చేసిన అభివృద్ధి కనబడుతుందని, లేదా ఈ పది నెలల్లో మేము చేసిన అభివృద్ధిని నిరూపిస్తామని బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు.

### ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

బోథ్ శాసనసభ్యులు అనిల్ జాదవ్ , మాజీ ఎంపీపీ శ్రీనివాస్ ఆదేశానుసారం. సోనాల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని బీ ఆర్ ఎస్ నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నిన్న ఆదిలాబాదులో జరిగినటువంటి రైతు పోరు యాత్రలో కేటీఆర్ ఉన్నది ఉన్నట్టుగా మాట్లాడినా కాంగ్రెస్ నాయకులు కేటీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం చాలా బాధాకరమన్నారు. రైతుబంధు ఇవ్వని రాష్ట్ర ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగిందని తెలిపారు.



## పాఠశాల అభివృద్ధికి కృషి
## - ఎమ్మెల్యే అనిల్ జాదవ్

**తలమడుగు అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

బోత్ నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తన వంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే అనిల్ యాదవ్ అన్నారు. శు



క్రవారం మండలంలోని సుంకిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల పరిశీలించి మాట్లాడుతూ పాఠశాల తరగతి గదులు పూర్తిగా శిథిలావస్థ కు చేరుకున్నాయని పిల్లలు కూడా భయంతో




చదువుకుంటున్నారని దాదాపు పాఠశాల నిర్మించి 40 సంవత్సరాలు గడిచాయని గ్రామస్తులు అన్నారు వెంటనే ఎమ్మెల్యే స్పందిస్తూ దీపావళి లోగా పనులు పూర్తి చేయిస్తానని హామీ ఇవ్వటంతో గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వెంకటేష్ కిరణ్ కుమార్ అబ్దుల్లా ప్రకాష్ అభిరామ్ రెడ్డి రాజేశ్వర్ గంగాధర్ గజానంద్ రామ్ కిషన్ వామన్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మెడికల్ రిపోర్టుల పరిశీలన



**శ్రీరాంపూర్, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో శుక్రవారం శ్రీరాంపూర్ ఏరియాలో ఉన్న 10 సర్వీస్ జనరల్ మజ్దూర్ ఖాళీలకు, దరఖాస్తు చేసుకున్న మెడికల్ ప్రాబ్లమ్స్ ఉన్న ఉద్యోగులకు, ఎస్ ఓ టు జి ఎం ఎన్ సత్యనారాయణ ఆధ్వర్యం లో వారి కి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా దరఖాస్తుదారులు తమ యొక్క మెడికల్ రిపోర్టులను కమిటీ వారి ముందు ఉంచినారు. కౌన్సిలింగ్ లో 152 మందికి గాను 94 మంది పాల్గొన్నారు. మూడు రోజులలో జరిగిన కౌన్సిలింగ్ మొత్తం 435 మందికి గాను 281 మంది హాజరైనారు. వారిలో వైద్యులు, కమిటీ వారు, పరిశీలించిన తర్వాత అర్హులైన పదిమందిని ఎంపిక చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిజిఎం పర్సనల్ పి అరవింద రావు , డీజీఎం ఐడి చిరంజీవులు , డివై సీఎంఒ డాక్టర్ పి రమేష్ బాబు, ఆర్థోపెడిక్ సర్జన్ డాక్టర్ సమీరా, సంధాని, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఏఈ కి క్షమాపణలు
# చెప్పిన కౌన్సిలర్ అశోక్ గౌడ్

**బెల్లంపల్లి, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎస్ సందీప్ కు ఎట్టకేలకు 22వ వార్డు కౌన్సిలర్ గడ్డం అశోక్ గౌడ్ శుక్రవారం మధ్యాహ్నం క్షమాపణలు చెప్పారు.దీంతో బెల్లంపల్లి మున్సిపాలిటీలో కౌన్సిలర్ ఏఈ కి మధ్య జరిగిన తాజా వివాదానికి మున్సిపల్ చైర్ పర్సన్ చొరవతో ఒక్క సారిగా శుక్రవారం సద్దుమణిగింది. మున్సిపల్ చైర్ పర్సన్ జక్కుల శ్వేత అధ్వర్యంలో ఛైర్ పర్సన్ తన ఛాంబర్ లోకి ఏఈ సందీప్ ను, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు లను పిలిపించి జరిగిన ఘటన పై ఇరువురిని అడిగి తెలుసుకున్నారు. ఇరువురితో మున్సిపల్ కార్యాలయ సిబ్బంది ,అధికారుల ,కొందరు మున్సిపల్ కౌన్సిలర్ల సమక్షంలో చైర్ పర్సన్ చర్చించారు. ఏఈ మనోభావాలు దెబ్బతినే విధంగా, అవమాన కరమైన పోస్ట్ లు సామాజిక మాధ్యమాల్లో పెట్టడం సరైంది కాదన్నారు. అధికారులతో స్నేహ పూర్వకంగా ఉంటూ వార్డుల్లో అభివృద్ధి పనులు చేయించుకోవాలని ఛైర్పర్సన్ అశోక్ గౌడ్ కు సూచించారు. ఎలాంటి విషయాలు మనస్సులో పెట్టు కోవద్దని ఏఈ కి కూడా సర్ది చెప్పడంతో కౌన్సిలర్ అశోక్ గౌడ్ ఏఈ కి మరొక సారి ఇలాంటి తప్పుడు పోస్టు లు పెట్టనని ఏఈ ని క్షమాపలు కోరుతున్నానని కౌన్సిలర్ చెప్పడంతో మున్సిపాలిటీలో జరిగిన తాజా వివాదానికి తెరపడింది.

## తెలంగాణ ఉద్యమకారుల అసోసియేషన్
## నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

**బజార్ హత్నూర్, అక్టోబర్ 25.సూర్య మేజర్ న్యూస్,**

బజార్ హత్నూర్ మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల వెల్ఫేర్ అసోసియేషన్ (రిజిస్టర్ సంఖ్య 57 య 2024)ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గుంజాల బాస్కర్ రెడ్డి అధ్వర్యంలో శు క్రవారం రోజు సమావేశం ఏర్పాటు చేసి ఉద్యమ కారులు ఎదుర్కొనే పలు సమస్యలు చర్చించిన పిమ్మట బజార్ హత్నూర్ మండల కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఈ కమిటీకి పార్టీలకు సంబంధం లేదని పార్టీలకు అతీతంగా పని చేయాలని తెలంగాణ కోసం 2014 కు ముందు అన్ని పార్టీ ల పాల్గొన్నారు.తెలంగాణ ఉద్యమకారుల అసోసియేషన్ బజార్ హత్నూర్ మండల అధ్యక్షులుగా బొడ్డు శ్రీనివాస్,ఉపాధ్యక్షులుగా చిలుకూరి భూమయ్య, చందాపురే అంకుష్,,ప్రధాన కార్యదర్శిగా మునేశ్వర్ నారాయణ,సాధారణ కార్యదర్శులుగా నిస్తే కానా సింగ్, మడిగె రమణ ,సంయుక్త కార్యదర్శులుగా చట్ల ఉత్తం,బుద్ధికొండ ధర్మయ్య,గజ్జెల అడెల్లు,లు, కోశాధికారి గా యాల్ల లింగారెడ్డి,కార్యవర్గ సభ్యులుగా ఛత్రపతి, కాశీనాథ్, సొంటకే చంద్రకాంత్,ఆరెల్లి ఆనంద్, బి. నర్సయ్య లు, సలహా సభ్యులుగా పద్వాల్ రాజు, చట్ల జగదీశ్వర్,పెందూర్ దేవురావ్, తాండ్ర పోతన్నలను ఎన్నుకొన్నట్లు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు గుంజాల భాస్కర్ రెడ్డి ఎన్నికల అధికారిగా వ్యవహరిస్తూ ప్రకటించారు.మిగిలిన వారు సభ్యులుగా ఉంటారని తెలిపారు.అనంతరం కొత్త కమిటీ వారికి శాలువా కప్పి సన్మానం చేసి అభినందనలు తెలిపారు.



## అవార్డు అందుకున్న జన్నారం హరిత మేనేజర్

**జన్నారం, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్ర టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన అవార్డుల్లో భాగంగా జన్నారం హరిత రిసార్ట్ మేనేజర్ ఎస్.వీరేంద్రకుమార్ ఎక్సలెంట్ అవార్డు అందుకున్నారు.విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనపర్చినందుకుగాను హైదరాబాదులోని హరిత రిసార్ట్ హెడ్ ఆఫీసులో రాష్ట్ర టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.ప్రకాష్ రెడ్డి శుక్రవారం ఎక్సెంట్ అవార్డును,ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అవార్డు అందుకున్న ఆయనను పలువురు అభినందించారు.



# ఐకె-1ఏలో ఐఎన్‌టియుసి బాయి బాట కార్యక్రమం





**శ్రీరాంపూర్, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్:**
ఐఎన్టీయూసి నేతృత్వంలో శుక్రవారం ఐ కె 1ఏ లో శ్రీరాంపూర్ ఏరియా ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్ రావు అధ్యక్షతన బాయి బాట కార్యక్రమం జరిగింది.నాయకులు కార్మికులను కలిసి వారి సమస్యలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానికంగా మాన్ రైడింగ్ సిస్టం సమయపాలనకు సంబంధించి, అదేవిధంగా గనిలో వెంటిలేషన్ క్యాంటీన్ నిర్వహణ టాయిలెట్స్ బాత్రూమ్స్ కొత్తవి నిర్మాణం చేయాలని అన్నారు. అదే విధంగా మోటార్ సైకిల్ షెడ్డును విస్తరించాలని అన్ని డిపార్ట్మెంట్లకు కొత్త రూముల నిర్మాణం చేసి వారికి కేటాయించి కార్మికులు ఎదుర్కుంటున్న ఇతర సమస్యలను కూడా పరిష్కరించాలని గని మేనేజర్‌కి ఐన్టీయూసి నాయకులు తెలియజేశామని అన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారం కోసం కొత్త హక్కులు తీసుకురావడం కోసం సింగరేణి విస్తరణ కోసం ఐన్టీయూసి చేస్తున్న కృషిని గుర్తించి కార్మికులందరూ మెంబర్షిప్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ఉపాధ్యక్షులు కలవేన శ్యామ్, ఉప ప్రధాన కార్యదర్శి గరిగే స్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఖబర్దార్ కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోం

**- కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆడే వసంతరావు**



**నేరడిగొండ అక్టోబర్ 25, :సూర్య మేజర్ న్యూస్:**
బిఆర్ఎస్ పార్టీ కేటీఆర్ రైతులపై ఎంతో ప్రేమ ఉన్నట్లుగా దొంగ ప్రేమ చూపిస్తూ ప్రజల్ని పక్కదోవ పట్టిస్తున్న కేటీఆర్ సీఎం రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఊరుకునేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ ఆడే వసంత్ రావు అన్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రంలో బోథ్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆడే గజేందర్ పిలుపు మేరకు కేటీఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నాడు ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బిఆర్ఎస్ నేత జోగురామన్న ఏర్పాటు చేసిన సభలో కేటీఆర్ హాజరయ్యారు.సభలో రైతులపై ఎంతో ప్రేమ ఉన్నట్టు దొంగ ప్రేమ చూపిస్తూ ప్రజల్ని పక్కదోవ పట్టిస్తున్నాడని,గతంలో లక్ష రూపాయల అరుణమాఫీ చేయకుండా ఐదేళ్లు రైతుల్ని మోసం చేశారని,బిఆర్ఎస్ పార్టీ కపట ప్రేమ చూపిస్తుందని,కేటీఆర్ నోటికి అడ్డు అదుపు లేకుండా ప్రజా పాలనపై సీఎం రేవంత్ రెడ్డిపై ఇష్టానుసార వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆడే వసంత్ రావు తోపాటు సీనియర్ నాయకులు ప్రఫుల్ చంద్ రెడ్డి రాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హెచ్ఐవి ,ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన




**కడెం,అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్ :**
కడెం మండలంలో స్థానిక సమాఖ్య ప్రియ దర్శిని కడెం మండలం లోని 21 గ్రామ సమాఖ్య మహిళా సభ్యులకు వైద్యాధికారులు హెచ్ఐవి మరియు ఎయిడ్స్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించారు. అనంతరం వ్యాధులు ప్రభలకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు తెలిపారు.ఇందులో ఐసిటిసి కౌన్సిలర్ రామ్ చందర్ , ఎపిఎం రాజ రమేష్, స్వామి, నర్సయ్య, విఠల్, మండల సమాఖ్య అధ్యక్షులు లక్ష్మీ, కోశాధికారి సుజాత, కార్యదర్శి లక్ష్మీ, తదితరులు పాల్గొన్నారు.

## గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో

# రొమ్ము క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం

**భైంసా టౌన్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**
భైంసా పట్టణంలోని గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాలలో జాతీయ రొమ్ము క్యాన్సర్ అవగాహన నెలలో భాగంగా బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భైంసా పట్టణ ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ స్నేహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 35 సంవత్సరాల వయస్సు పైబడిన స్త్రీలకు రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందని అన్నారు.కావున మీ కుటుంబ వైద్యుని నుండి స్వయం పరీక్ష విధానాన్ని తెలుసుకొని స్వతహాగా పరిక్షించుకుంటే క్యాన్సర్ ను మొదటి దశలోనే పసిగట్టవచ్చు అని తెలిపారు. ఇలాంటి




అవగాహన కార్యక్రమాలు మరిన్ని జరగాలని అన్నారు.అలాగే ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకుంటూ,ప్రతిరోజు వ్యాయామం చేస్తూ మంచి పౌష్టికాహారం తీసుకోవడం వల్ల క్యాన్సర్ బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల డైరెక్టర్ ముష్కం ప్రసన్న రాణి,ముష్కం తన్విశ్రీ,కళాశాల అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# బుద్ధుని బోధనలు ప్రపంచానికే ఆదర్శం



**వాంకిడి అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**
గౌతమ బుద్ధుని బోధనలు ప్రపంచానికే ఆదర్శమని బిఎస్ఐ బౌద్ధ మహాసభ బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షుడు మహల్కార్ అశోక్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహారలో నిర్వహించిన వర్ష వాష్ ముగింపు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ గౌతమ బుద్ధుని చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోనే కాకుండా జిల్లా వ్యాప్తంగా మూడు నెలల పాటు గౌతమ బుద్ధుని జీవిత చరిత్ర పై గ్రంథ పఠన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. బుద్ధుడు అంటే జ్ఞాని అని, సంపూర్ణ జ్ఞానం కలిగిన వ్యక్తిని బుద్ధుడు అంటారని అన్నారు. అలాంటి బుద్ధుడు మార్గాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని ఆయన సూచించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు వర్ష వాసు ముగింపు సందర్భంగా అభ్యుదయ ఆర్ట్స్ అకాడమీ హైదరాబాద్ వారిచే సంఘం, శరణం, గచ్చామి, అనే నాటికను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుండి ఉపాసకులు అధిక సంఖ్యలో హాజరైనారు. ఈ కార్యక్రమంలో బీ ఎస్ ఐ జిల్లా అధ్యక్షుడు అశోక్ మహెూల్కర్, మండల అధ్యక్షుడు జైరాం, ప్రధాన కార్యదర్శి సునీల్ కుమార్ దుర్గె, నాయకులు ప్రశాంత్, సందీప్, విలాస్, ప్రసాద్, అరుణ్, రామాబాయ్ మహిళా మండలి సభ్యులు, దళితసంఘ్ నాయకులు పాల్గొన్నారు.

# మహా సమ్మేళనం విజయవంతం చేయండి



**గుడిహత్నూర్,అక్టోబర్,25 మేజర్ సూర్య**
న్యూస్:ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నవంబర్ 3 న కాన్సిరాం ప్రాంగణం హైదరాబాద్ లో ఏర్పాటు చేసిన డీఎస్పీ పార్టీ కార్యకర్తల మహా సమ్మేళనం ను విజయవంతం చేయాలని శుక్రవారం డీఎస్పీ పార్టీ మండల అధ్యక్షుడు బడుగు రాజేశ్వర్ గోడ ప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 90 శాతం ఉన్న బీసీ, ఎస్టీ, ఎస్సి, పీడిత ప్రజల ఆత్మగౌరవం ,అధికారం కోసం మహా సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీలలో వెనుకబడిన ప్రజలకు రాజకీయం అధికారంలో ఎలాంటి వాటా లేదన్నారు.అందుకోసమే డిఎస్పి సైనికులు పార్టీ కార్యకర్తలు నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మహా సమ్మేళనంను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో వేణు, దావీద్, రవి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలి

**కుబీర్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**
కుబీర్ మండలంలోని మాలేగాం ప్రాథమిక పాఠశాలలో "రూమ్ టూ రీడ్"అనే స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసిన ఆదర్శ గ్రంథాలయాన్ని మండల విద్యాధికారి ఆర్.విజయ్ కుమార్ ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పుస్తక పఠనంతో విజ్ఞానం పెంపొందించుకోవచ్చని,విద్యార్థులో పఠన సామర్థ్యాలు పెరగడానికి దోహదపడుతుందని,ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ రజిత,ప్రధానోపాధ్యాయులు అనురథ్ ఉపాధ్యాయులు రజిత,సరిత,సంస్థ ప్రతినిధి రాము, సిఆర్పి రవీందర్,పోషకులు,తదితరులు పాల్గొన్నారు.



# పశుగణన సర్వేను పకడ్బందీగా చేపట్టాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు

**ఆసిఫాబాద్ ప్రతినిధి 25 అక్టోబరు సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో పశుగణన సర్వే ప్రక్రియను చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) దాసరి వేణు అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టర్ భవన సముదాయంలో గల జిల్లా అదనపు కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా పశు వైద్యాధికారి సురేష్ కుమార్, వైద్య అధికారులతో కలిసి 21వ అఖిలభారత పశుగణన–తెలంగాణ కార్యక్రమ గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ 21వ అఖిలభారత పశుగణన–తెలంగాణ సర్వే కార్యక్రమం ఫిబ్రవరి 28, 2025 వరకు కొనసాగుతుందని, ఈ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి పశువుల వివరాలు సేకరించి ప్రభుత్వం నిర్ణయించిన ఆన్ లైన్ పోర్టల్ లో ఇలాంటి పొరపాట్లు లేకుండా నమోదు చేయాలని తెలిపారు. జిల్లాలోని 15 మండలాలలో పశు



గడన సర్వే కార్యక్రమం కొరకు 86 మంది ఎన్యుమరేటర్లు, 11 మంది సూపర్ వైజర్లను నియమించడం జరిగిందని, ఎలాంటి పొరపాట్లు లేకుండా సర్వే ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి డా. విజయ్, వైద్యాధికారులు పాల్గొన్నారు.

### కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పనులు

# నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ - లక్ష్మీనరసింహ ఎత్తిపోతల

### పథకానికి సంబంధించి పనుల పురోగతి వివరాల సేకరణ -

### నీటిపారుదల అధికారులతో సమావేశం

**నిర్మల్ అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో నీటిపారుదల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిర్దేశించిన గడువులోగా కాళేశ్వరం 27 ప్యాకేజీ పనులను పూర్తి చేయాలని ఆదేశించారు. కాళేశ్వరం ప్రాజెక్టు 27వ ప్యాకేజీ పథకంలో భాగంగా లక్ష్మీనరసింహ ఎత్తిపోతల పథకానికి సంబంధించి పనుల పురోగతి వివరాలను ఆమె అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో ఎటువంటి అలసత్వం వహించకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ప్రాజెక్టుకు సంబంధించి భూసేకరణ వివరాలను మండలాల వారీగా అడిగి తెలుసుకున్నారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ ఎస్ఈ రవీందర్, ఈఈ అనిల్, డిప్యూటీ ఈఈ నరేష్ కుమార్, ఏఈఈలు మీరాజుద్దీన్, గంగాధర్ లు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి పైనే మొక్కజొన్న కుప్పలు

## ...ప్రయాణికులకు తప్పని తిప్పలు

**లోకేశ్వరం,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

లోకేశ్వరం మండలం పుస్పూర్ నుంచి కాండ్లి వరకు వెళ్ళే రోడ్డు



పై రైతులు సాగు చేసిన మొక్కజొన్న కుప్పలను రహదారిపై ఆరబేడుతున్నారు. దీంతో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి సమయంలో రోడ్డపై కుప్పలు కన్పించకపోవడంతో పలువురు వాహనదారులు ప్రమాదాల భారిన పడుతున్నారని అధికారులు స్పందించి రోడ్డుపై పంటకుప్పలు పోయకుండా చర్యలు తీసుకోవాలని వాహనదారులు కోరుతున్నారు.

### మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు తరలిరండి

**మందమర్రి టౌన్, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా సీఎం రేవంత్ రెడ్డి కమిటీ పేరుతో కాలయాపన చేస్తూ, మాదిగలను మోసం చేస్తున్న విధానాన్ని నిరసిస్తూ ఈ నెల 27 న జన్నారం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా మాదిగల ధర్మయుద్ధ సదస్సుకు మాదిగలు, మాదిగ ఉపకులాల సమాజం అధికసంఖ్యలో తరలిరావాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు చెన్నూరి సమ్మయ్య మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జీడి సారంగం మాదిగ అధ్యక్షతన పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు వెలువడిన వెంటనే రేవంత్ రెడ్డి సర్కార్ అసెంబ్లీ సాక్షిగా మాదిగలకు మాట ఇచ్చి, ఇప్పుడు మాలల ఒత్తిళ్లకు తలొగ్గి వర్గీకరణ అంశాన్ని జాప్యం చేస్తు మాదిగలకు తీవ్ర అన్యాయానికి గురిచేయడం జరుగుతుందనీ, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వర్గీకరణ అమలు చేయాలని డిమాండ్ చేశారు. జన్నారంలో నిర్వహిస్తున్న సదస్సుకు ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పాల్గొని ప్రసంగిస్తారని, ఇట్టి సదస్సుకు ప్రతి ఒక్కరు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జి జీడి సారంగం మాదిగ, మండల అధ్యక్షులు అసంపల్లి శివకుమార్ మాదిగ, పట్టణ ఇంచార్జి చిలుముల రాజుకుమార్, గౌరవ అధ్యక్షులు రాచర్ల సరేష్ మాదిగ, అయిందాల సధి మాదిగ, ఎంఎస్ఎఫ్ జిల్లా నాయకులు మాదుగుల రాజు కుమార్ మాదిగ, నందిపాటి రాజు కుమార్, చిలుముల కుమార్ మాదిగ, కన్నూరి రాజేందర్ మాదిగ, రాం వంశీ మాదిగ, అసంపల్లి తిరుపతి మాదిగ, ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తాం



**ఉట్నూర్,,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గ్రామస్థాయిలో బిజెపి పార్టీని బలోపేతం చేస్తామని బిజెపి రాష్ట్ర నాయకుడు రితేష్ రాథోడ్ అన్నారు. ఉట్నూర్ మండల కేంద్రంలో ఆయన బిజెపి నాయకులతో కలిసి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బిజెపి కార్యకర్తల కృషితోనే జిల్లాలో బిజెపి పార్టీ బలపడిందని గ్రామస్థాయిలో కార్యకర్తలు మరింత కృషి చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలిచేలా చూడాలన్నారు.

### సీఎంపై ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సమంజసం కాదు.

**ఉట్నూర్,,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

ఉట్నూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో



శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మబొజ్జు పటేల్ ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇష్టం వచ్చినట్టు మాట్లాడడం సమంజసం కాదని ధ్వజమెత్తారు. ముందు మీ ప్రభుత్వం హయాంలో ప్రజలకు ఏం చేశారో ప్రజలకు చెప్పకుండా మాపై అనవసరంగా మాట్లాడితే సహించమని హెచ్చరించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను త్వరలోనే అమలు చేస్తామన్నారు.

### మహనుభావులు చూపిన మార్గంలో నడవాలి

**ఉట్నూర్,,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

అదివాసి హక్కుల పోరాట యోధుడు కుంరం సురు వర్ధంతిని శుక్రవారం ఉట్నూర్ మండలంలోని కొలంగూడా గ్రామంలో ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ఖుష్బూగుప్త కుంరం సురూ విగ్రహానికి నివాళి అర్పించారు. అంతకుముందు పిఒకు గ్రామస్తులు ఘనస్వాగతం పలికారు. పిఓ మాట్లాడుతూ.. అలదివాసి హక్కుల కోసం పోరాడిన యోధుల చరిత్రను ప్రతిఒక్కరు తెలుసుకోవాలన్నారు. ఆదివాసీ గుడాల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు సంఘాల నాయకులు పాల్గొన్నారు.



## బిజెపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ పై లేనిపోని

## ఆరోపణలు చేయడం సిగ్గుచేటు

**లక్షట్టిపేట,అక్టోబర్. 25,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో శుక్రవారం. విశ్రాంతి భవనంలో. బీజేపి పట్టణం . మండలం శాఖ. ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించిన బీజేపి నాయకులు మాట్లాడుతూ. ఏదైతే నిన్న కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్‌లో బీజేపి జిల్లా అధ్యక్షులు రఘునాథ్ .పై లేని పోని ఆరోపణలు చేసి మాట్లాడ్డం సిగ్గు చేటు. దొంగ దొంగ అంటే భుజాలు సర్దుకున్నట్టు ఉంది మీ వ్యవహారం, మరొకసారి బీజేపి పార్టీ పై కానీ రఘునాథ్ . పై గాని అనుచిత వాక్యాలు చేస్తే సాహించేది లేదు. జిల్లా అధ్యక్షులు రఘునాథ్ . ఎన్నో సేవకార్యక్రమాలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవకే అంకితమై ముందుకు పోతున్న వ్యక్తిపై కాగ్రెస్ నాయకులు ఆరోపణలు చెయ్యడం సరికాదు,కాంగ్రెస్ పార్టీ ఏదైతే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చే దానిపై ద్రుష్టి పెట్టి హామీలు అమలు పర్చాలని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విరమల హరి గోపాలరావు, మండల అధ్యక్షుడు బొప్పు కిషన్, అధికార ప్రతినిధి బుద్ధి లక్ష్మణ్, జిల్లా కోశాధికారి గుండా ప్రభాకర్, గడిగోపుల చంద్రమౌళి,హేమంత్ రెడ్డి, మోట పలుకుల సతీష్, వెంబడి వెంకటేష్, ముష్కం గంగన్న, కోమాకుల రవి, రాజ గురువయ్య, సుధాకర్, రాకేష్, ఆనంద్, లకావతీశ్వర్, సిరిమల వెంకటేష్, బిల్లా అనిల్, సారం వినోద్, భూత అధ్యక్షులు, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



### పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా

## నిర్మల్ సబ్ డివిజన్ పోలీస్ ఆధ్వర్యంలో మెగా రక్త దాన శిబిరం

**నిర్మల్ అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్**

ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారండి..: జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల అన్నారు.శుక్రవారం మొత్తం 120 యూనిట్ల రక్త సేకరణ పోలీస్ అమరవీరుల




సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా అమరవీరుల త్యాగలను స్మరిస్తూ నిర్మల్ పట్టణం లోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో నిర్మల్ సబ్ డివిజన్ పోలీస్ వారు పట్టణ ప్రభుత్వ బ్లడ్ బ్యాంక్ వారి సహకారం తో ఏర్పాటు చేసిన మెగా రక్త దాన శిబిరం కు ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా ఎస్పీ క్యాంప్ ని ప్రారంభించారు.అనంతరం ఎస్పి మాట్లాడుతూ...అమరవీరులు సమాజం కోసం, దేశం కోసం, రేపటి తరాల మంచి భవిష్యత్తు కోసం ప్రాణత్యాగాలు చేశారని వారి త్యాగాలను వెలకట్టలేమన్నారు. అమరుల త్యాగ ఫలంగానే ఈరోజు దేశం, రాష్ట్ర ప్రజలందరూ శాంతియుతంగా, ప్రశాంతంగా ఉన్నారన్నారు. రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, క్లిష్ట పరిస్థితులల్లో ,ఉన్నప్పుడూ ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని ప్రాణాపాయ స్థితిలో ఉన్న వారికి రక్తదానం చేసి వారిపాలిట దేవుళ్ళుగా మారతారు అన్నారు. థలసేమియా, క్యాన్సర్, మెడికల్ ఎమర్జెన్సీ పేషంట్లు, బ్లడ్ కేన్సర్ రోగులు, హిమోఫీలియా, ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడిన వారికి, తదితర జబ్బుల తో బాధపడుతున్న వారి కోసం ఎక్కువగా రక్తం అవసరం ఉంటుందని, ప్రతి ఒక్కరూ ఇటువంటి సామాజిక సేవలలో పాల్గొని తోటి వారి ప్రాణాలను కాపాడటములో తమవంతు సహాయము గా రక్త దానం చేయడం అనేది ఒక సామాజిక సేవా కార్యక్రమం అని, ఆపదలో ఉన్న ప్రాణాలు రక్షించడానికి ఎంతో ఉపయోగపడుతుందని మిమి ఆరోగ్య పరిస్థితి ని బట్టి ఆరోగ్యంగా ఉండే ప్రతి మనిషి 6 నెలలకొకసారి రక్తదానం చేయాలని సూచించారు.ఈ కార్యక్రమం ఘనంగా ఏర్పాటు చేసిన డిఎస్పీ గంగా రెడ్డి టీమ్ నీ ప్రశంసించారు. అనంతరం రక్తదానం చెసిన వారీకి పండ్లు మరియు పానీయాలు అందించి అభినందించారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ డిఎస్పీ గంగా రెడ్డి , ఇన్స్పెక్టర్ లు ప్రవీణ్ కుమార్, రామ కృష్ణ , నవీన్ కుమార్ , ఆర్ఐ లు రామ్ నిరంజన్ రావు, శేఖర్ , ఎస్సైలు , ఆర్.ఎస్సైలు , పోలీస్ సిబంది మరియు రక్త దాన ఉత్సాహకులు పాల్గొన్నారు

### పల్సి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ రాజన్న ఎన్నిక

**కుబీర్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

కుబీర్ మండలం పల్సి గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షునిగా డాక్టర్ రాజన్న ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను పరిష్కరిస్తూ గ్రామ అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తానని తెలియజేశారు.అదేవిధంగా గ్రామస్తులు గ్రామ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.



### ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేసిన ఏడిఏ

**సోన్, అక్టోబర్ 25 సూర్య మేజర్ న్యూస్:**

మండలంలోని పలు ఫెర్టిలైజర్ షాపులను విత్తన షాపులను శుక్రవారం నిర్మల్ ఏ డి ఏ భాస్కర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏ డి ఏ భాస్కర్ ఫర్టిలైజర్ షాపులో స్టాకు రిజిస్టర్ లను, పి ఓ ఎస్ మిషన్లను పరిశీలించారు. ఏ డి ఏ భాస్కర్ మాట్లాడుతూ షాపులలో స్టాకు రిజిస్టర్ లలో స్టాకు నమోదు చేయాలని, అమ్మకం చేస్తున్న కంపెనీల పిసీలు కలిగి ఉండాలని అన్నారు. యాసంగి ప్రారంభమవుతున్న సందర్భంలో విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు రైతులకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, రైతులకు మంచి నాణ్యమైన విత్తనాలని అమ్మాలని డీలర్లకు సూచన చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వినోద్ కుమార్ డీలర్స్ రాజేందర్ పాల్గొన్నారు.

### పోస్టల్ డిపార్ట్మెంట్లో ఉద్యోగం సాధించిన విద్యార్థికి ఘనంగా సన్మానం

**భైంసా టౌన్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

తానూరు మండలం ఝరి(బి)తండా గ్రామానికి చెందిన రాథోడ్ దినేష్ ఇటీవలే విడుదలైన పోస్టల్ డిపార్ట్మెంట్లో బీపీఎంగా ఎంపికకావడం జరిగింది.ఈ సందర్భంగా దినేష్ ను విద్యా భారతి జూనియర్ కళాశాల యాజమాన్యం శాలువాతో



ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థి దినేష్ పోస్టల్ రంగంలో ఉద్యోగం సాధించడం ఆనందంగా ఉందన్నారు. అంతేకాకుండా భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఝరి(బి)తండా గ్రామ మాజీ సర్పంచ్ రోహిదాస్,కళాశాల అధ్యాపకులు ఆకాష్, భోజన్న,తదితరులు ఉన్నారు.



### పట్టభద్రులు ఓటు హక్కును నమోదు చేసుకోవాలి

**ముధోల్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండల కేంద్రంలోని వివిధ గ్రామాల పట్టబద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల దృష్ట్యా తమ ఓటు హక్కును ఆన్లైన్ విధానంలో గాని లేక మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో గాని దరఖాస్తు చేసుకోవాలని మండల తహసిల్దార్ శ్రీకాంత్ తెలిపారు. పట్టభద్రులు ఫారం నంబర్ 18, ఉపాధ్యాయులు ఫారం నంబర్ 19 దరఖాస్తులను నింపాలని కోరారు.

### గిరిజన బిడ్డకు భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవి

**ముధోల్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

ముధోల్ మండలంలోని ఎడ్ బిడ్ తాండా గ్రామానికి చెందిన గిరిజన బిడ్డ,కాంగ్రెస్ యువ నాయకుడు రాథోడ్ రాంనాథ్ ముధోల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఎంతో కృషి చేశారు.తన కృషికి ఫలితంగా తెలంగాణ ప్రభుత్వం భైంసా మార్కెట్ కమిటీ డైరెక్టర్ పదవికి ఎంపిక చేసింది.కాంగ్రెస్ పార్టీలో సామాన్య కార్యకర్తకు డైరెక్టర్ పదవి లభించడంపై సర్వత్ర హర్ష వ్యక్తం చేస్తున్నారు.గురువారం భైంసా మార్కెట్ యార్డులో డైరెక్టర్ గా ప్రమాణ స్వీకారం చేశారు.

### విద్య-ఆరోగ్యానికి కాంగ్రెస్ మొదటి ప్రాధాన్యత -ముధోల్ కాంగ్రెస్ నాయకులు

**ముధోల్,అక్టోబర్ 25,సూర్య మేజర్ న్యూస్**

కాంగ్రెస్ ప్రభుత్వం విద్య, ఆరోగ్యానికి తొలి ప్రాధాన్యతను ఇస్తుందని ముధోల్ నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి,పతంగి కిషన్ పేర్కొన్నారు.ముధోల్ మండల కేంద్రంలో ఇటీవల ప్రారంభమైన డిగ్రీ కళాశాల ఏర్పాటు కొరకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి సీతక్క ఎంతో కృషిచేసారని, పలుసార్లు విద్యాశాఖ మంత్రి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసారన్నారు.ప్రారంభోత్సవంలో దొర్లిన తప్పులు క్షమించారానివని,ముధోల్ అభివృద్ధి కోసం కాంగ్రెస్ నాయకులు మౌనంగా ఉన్నారని తెలిపారు.ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా చూసుకోవాలని హెచ్చరించారు. అలాగే నూతనంగా ఏర్పడిన డిగ్రీ కాలేజీ వద్ద చుట్టూ గ్రామాలనుండి వచ్చే విద్యార్థుల కోసం రిక్వెస్ట్ బస్ స్టాప్ ను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అజీజ్,తదితరులు పాల్గొన్నారు.



### రాంజి గోండు విద్యార్థి నిలయానికి సింగరేణి చేయూత



**మందమర్రి, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

రాంజీ గోండు విద్యార్థి నిలయ వనవాసి కళ్యాణ పరిషత్ లో నిర్వహించిన కార్యక్రమానికి మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ జి దేవేందర్ ముఖ్య అతిథులుగా హాజరై మందమర్రి ఏరియా సి.ఎస్.ఆర్ నిధుల నుండి రాంజి గోండు విద్యార్థి నిలయ కోశాధికారి లక్ష్మణ్ మూడు లక్షల ముప్పై నాలుగు వేల ఆరు వందల రూపాయల చెక్కును శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ విద్యార్థులకు మంచి చదువుతో పాటు ఆరోగ్యం, నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలని నిర్వాహకులను కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. ఈ విద్యానిలయాన్ని స్థాపించి అనాథ పిల్లలను చేరదీసి ఇంత మంచి విద్యను అందిస్తున్న నిర్వాహకులను అభినందించారు. అలాగే సింగరేణి సంస్థ సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, సేవ కమ్యూనికేషన్ సెల్ కోఆర్డినేటింగ్ అధికారి ఎండి ఆసిఫ్, ఆశ్రమ నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### పట్ట బద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుకు ఉచిత క్యాంప్ - విహెచ్పీఎస్ జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ



**మందమర్రి టౌన్, అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్ ఉమ్మడి జిల్లాల పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు గాను పట్టణంలోని పట్టభద్రులు తమ ఓటును నమోదు చేసుకునేందుకు ఉచిత క్యాంప్ నిర్వహిస్తున్నట్లు వికలాంగుల హక్కుల పోరాట సమితి జాతీయ నాయకులు పెద్దపల్లి సత్యనారాయణ తెలిపారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 27 న ఆదివారం ఉదయం 9 గం"నుండి సాయంత్రం 4 "గంటల వరకు మున్సిపల్ కార్యాలయం ప్రక్కన శ్రీ వెంకటేశ్వర ఇంటర్నెట్ జిరాక్స్ సెంటర్ లో ఉచితంగా ఓటు నమోదు చేయడం జరుగుతుందని, 2021 వరకు డిగ్రీ పూర్తి చేసిన వారు, పాస్ ఫోటో సైజ్ ఫోటో, ఆధార్ కార్డు, డిగ్రీ ప్రొవిజనల్ తీసుకు వచ్చి ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. వివరాలకు 9989796056, 8919701070 నెంబర్లలో సంప్రదించాలని ఆయన కోరారు.

### రహదారి మరమ్మత్తు పనులు పరిశీలించిన ఎంపీడీఓ

**మందమర్రి అక్టోబర్ 25, సూర్య మేజర్ న్యూస్.**

ఇటీవల కురిసిన వర్షాలతో పొన్నారం గ్రామంలో దెబ్బతిన్న రోడ్ల మరమత్తు పనులను ఎంపీడీఓ ఎన్ రాజేశ్వర్ శుక్రవారం పరిశీలించారు. మండలంలోని పొన్నారం గ్రామపంచాయతీలో దెబ్బతిన్న రోడ్లను మరమ్మతు పనులు త్వరగా పూర్తిచేయాలని సూచించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం సమీపంలో, గ్రామంలోని పోచమ్మ గుడి దగ్గర రోడ్లు ఇటీవల కురిసిన వర్షాలతో దెబ్బతిని గుంతలమయం అయ్యాయని దీంతో రైతులు తమ పొలాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతుల ఇబ్బందులు తొలగించేందుకు మరమ్మత్తు పనులు చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి హరీష్, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, బొజ్జ రాములు, బేర సమ్మయ్య, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య గ్రామ రైతులు పాల్గొన్నారు.

